స్వచ్ఛత క్యాంపెయిన్‌లో భాగస్వాములవ్వాలి

మందమర్రి, సెప్టెంబర్ 16 : కేంద్ర ప్రభుత్వ కోల్‌మినిస్ట్రీ ఆదేశాల మేరకు ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛత క్యాంపెయిన్ 4.0లో ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు భాగస్వాములవ్వాలని మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ పిలుపునిచ్చారు. జీఎం కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యాంపెయిన్ విధి విధానాలపై పలు సూచనలు చేశారు. కార్యాలయాలను శుభ్రపర్చడంతో పాటు, వాటి సుందరీకరణ, సరైన పద్ధతుల్లో రికార్డులను భద్రపరచడం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఏఎస్‌వో రవీందర్, కేకేఓసీ పీవో రమేశ్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ప్రభాకర్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో అధికారులకు అవగాహన కల్పిస్తున్న జీఎం దేవేందర్

సీఎస్ఆర్ నిధుల నుంచి సాయం అందించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 16 : తెలంగాణ, ఏపీలోని వరద బాధితులకు సింగరేణి సీఎస్ఆర్ నిధుల నుంచి సాయం అందించాలని హెచ్ఎంఎస్ వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి ఎం అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం శ్రీరాంపూర్ వర్క్‌షాప్ డీవైజీఎం రవీందర్‌కు వినతిపత్రం అందించారు. వరద బాధితులకు సోషల్ రెస్పాన్స్‌బులిటీ కింద సింగరేణి సాయం చేయాలని, కార్మికుల వేతనాల నుంచి ఒక్క రోజు వేతనం రికవరీ చేయద్దని డిమాండ్ చేశారు. కార్మికుల ఇష్టం లేకుండా యాజమాన్యం రికవరీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు చరణ్‌తేజ్, ప్రవీణ్, వినయ్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ వర్క్‌షాప్ డీవైజీఎం రవీందర్‌కు వితని ఇస్తున్న హెచ్ఎంఎస్ నాయకులు

శాంతినికేతన్ స్కూల్‌కు బెస్ట్ అవార్డు

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 16 : కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాంలోని శాంతినికేతన్ స్కూల్‌కు బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డు వచ్చినట్లు కరస్పాండెంట్ రమణ్ సోమవారం తెలిపారు. ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత విద్యాలయాలను గుర్తించి, బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డుకు ఎంపికచేసినట్లు స్పష్టం చేశారు. కాగా, హైదరాబాద్‌లో కరస్పాండెంట్‌ను సత్కరించి, అవార్డు అందించారు. ప్రిన్సిపాల్ డేవిడ్, తోటి ఉపాధ్యాయు లు, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల నిరంతర కృషితోనే అవార్డు పొందినట్లు ఆయన తెలిపారు.

అవార్డు అందుకుంటున్న కరస్పాండెంట్ రమణ్

డీఎస్పీ రమానుజంకు సన్మానం

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 16 : కాగజ్‌నగర్ నూతన డీఎస్పీ రామానుజంను విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ప్రతినిధులు ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జయదేవ్ అబ్రహం, కార్యదర్శి శివప్రసాద్, ప్రతినిధులు నర్సయ్య, బీ నర్సయ్య, అన్వర్ హైమద్, సుభాష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ రామానుజంను సన్మానిస్తున్నా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

ముస్లిం యువకుల ఆధ్వర్యంలో రక్తదానం

సిర్సూర్(టీ), సెప్టెంబర్ 16 : ఈద్-ఉల్-నబీ సందర్భంగా సిర్సూర్(టీ) సామాజిక దవాఖానలో సోమవారం ముస్లిం యువకులు రక్తదాన శిబిరం నిర్వహించారు. కాగజ్‌నగర్ జీవన్‌ధార వలంటరీ సహకారంతో శిబిరం ఏర్పాటు చేశారు. మండల కేంద్రానికి చెందిన దాదాపుగా 45 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు, యువకులు సోహేల్ హైమద్, కీజర్ హుస్సేన్, సయ్యద్ మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్నా ముస్లిం యువకుడు

క్రీడాకారుడికి అభినందనలు

మెరిట్ సర్టిఫికెట్‌తో మహేష్

ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 16 : తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14, 15వ తేదీల్లో హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టులోని క్రీడాకారుడు మహేశ్‌కు సోమవారం సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ అధికారి తిరుపతి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మహేశ్ మాట్లాడుతూ.. తమ వార్డెన్ అందించిన సహకారంతోనే ఈ విజయం సాధించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది రమేశ్, రాజ గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖైర్‌గూడ ఓసీపీని పరిశీలిస్తున్న సింగరేణి డైరక్టర్ (పీపీ) వెంకటేశ్వరరెడ్డి

బెల్లంపల్లి ఏరియాలో డైరక్టర్ పర్యటన

రెబ్బెన, సెప్టెంబర్ 16 : బెల్లంపల్లి ఏరియాలో సోమవారం సింగరేణి డైరక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు) జీ వెంకటేశ్వరరెడ్డి పర్యటించినట్లు బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలుసుకున్నారు. గని లోపలికి వెళ్లి పని స్థలాలు, నిల్వ ఉన్న నీరు, పంపింగ్ వ్యవస్థలను క్షుణంగా పరిశీలించారు. అనంతరం వట్టి వాగు, కాపర్ డ్యామ్‌ను పరిశీలించారు. అనంతరం ఉల్లిపేట, డోర్లి గ్రామాలకు వెళ్తూ, మార్గంలోని వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులు పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని సివిల్ అధికారులకు సూచించారు. వెస్ట్ వ్యూ పాయింట్ నుంచి ఖైర్‌గూడ ఓసీపీ పని స్థలాలను చూశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. డైరక్టర్ వెంట బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్, ఎస్‌వోటూజీఎం రాజమల్లు, పీవోలు నరేందర్, ఉమాకాంత్, ఏరియా ఇంజినీర్ భీంరావ్‌జాడే, పీఈ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీ మహిళ లతో కలిసి ఈడీ రాజశేఖర్, ఇతర అధికారులు

సద్వినియోగం చేసుకోవాలి

జైపూర్, సెప్టెంబర్ 16 : ఎస్టీపీపీ సింగరేణి సేవాసమితి ద్వారా ప్రభావిత గ్రామాల మహిళలకోసం ప్రారంభించిన కుట్టుశిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈడీ రాజశేఖర్ సూచించారు. 25 మంది మహిళలతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సోమవారం అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ మహిళా సాధికారత కోసం ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే సేవాసమితి ద్వారా మహిళలకు వివిధ రకాల స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నట్లు చెప్పారు. సింగరేణి సంస్థ చేస్తున్న కార్యక్రమాలను వినియోగించుకొని, స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ శిక్షకురాలు రఫియా, సేవా సమితి ఇన్‌చార్జి అధికారి ఠాకూర్ మోహన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రలో కత్తితో హల్‌చల్!

పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు

చెన్నూర్ టౌన్, సెప్టెంబర్ 16 : చెన్నూర్ పట్టణంలోని కొత్తగూడెం కాలనీలో ఆదివారం రాత్రి జరిగిన గణేశ్ నిమజ్జన శోభాయాత్రలలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. కత్తితో ఓ యువకుడు హల్‌చల్ చేశాడు. నిమజ్జనానికి సంబంధించి రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టారు. కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయమై ఫిర్యాదు అందకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 16 : కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు వద్ద వినాయక నిమజ్జన స్థలాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫైర్, రెవెన్యూ, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల సమన్వయంతో సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, డీఈ రమాదేవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శంకర్, నాయకులు సిందం శ్రీనివాస్, దెబ్బెటి శ్రీనివాస్, విశ్వేశ్వర్‌రావు, శివకుమార్ తదితరులున్నారు.

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION
DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టేజ్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
Cinepolis ATRIUM మాల్ - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis హుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పశ్చవెక్షిప్ మాల్ - కూడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
INOX PRISM మాల్ - గచ్చిబౌలి
మీరజ్ పీవీఆర్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ పీవీఆర్ - ఐదీఎల్
మీరజ్ పీవీఆర్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీసరపింహ - మియాపూర్
AMB ఎఎంబి - గచ్చిబౌలి
MOVIETIME ప్లాటిపస్ - అమీర్‌పేట
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటిపస్ - గచ్చిబౌలి
ASIAN పీవీఆర్ ఫ్లేర్ - ఉప్పల్
ASIAN ఎంఎం - అత్తాపూర్
ASIAN సినీప్లానెట్ - కొంపల్లి
ASIAN ఎంకాట్ - అత్తాపూర్
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
GPR జీపీఆర్ - కూకట్‌పల్లి
TIVOLI తివోలి - సికింద్రాబాద్
ఐపీ ఎ/సి - చందానగర్
షా కాంప్లెక్స్ - చింతల్
అపర్ణ ఐవీఆర్ - నల్లగండ్ల
VLS శ్రీదేవి - చిలకలగూడ
మల్టీప్లెక్స్ ఎ/సి - ఖమ్మం
మల్టీప్లెక్స్ ఎ/సి - గోదావరిఖని
మల్టీప్లెక్స్ ఎ/సి - జగిత్యాల
మల్టీప్లెక్స్ ఎ/సి - సిరిసిల్ల
మల్టీప్లెక్స్ - బాన్సువాడ
మల్టీప్లెక్స్ - భద్రాచలం
మల్టీప్లెక్స్ - సత్తుపల్లి
మల్టీప్లెక్స్ - కరీంనగర్
మల్టీప్లెక్స్ - కొత్తగూడెం
మల్టీప్లెక్స్ - నిజామాబాద్
మల్టీప్లెక్స్ - జహీరాబాద్
మల్టీప్లెక్స్ - రాయచూర్
మల్టీప్లెక్స్ - మహబూబ్‌నగర్
మల్టీప్లెక్స్ - ఆదిలాబాద్
మల్టీప్లెక్స్ - సంగారెడ్డి
మల్టీప్లెక్స్ - తాండూర్
మల్టీప్లెక్స్ - వికారాబాద్
మల్టీప్లెక్స్ - మెదక్
మల్టీప్లెక్స్ - కామారెడ్డి
మల్టీప్లెక్స్ - ఎల్లారెడ్డి
మల్టీప్లెక్స్ - బోధన్
మల్టీప్లెక్స్ - ఆర్మూర్